పద్మశాలీల బోనాల ఉత్సవం

దుద్దెడలో వాహనంపై చీర నేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 1 : కొండపాక మండలం దుద్దెడలో దీపావళి పండుగను పురస్కరించుకొని గురువారం గ్రామదేవతలు ముత్యాల పోచమ్మ, దూస కుంట నల్ల పోచమ్మలకు మార్కండేయ పద్మ శాలి సమాజం ఆధ్వర్యంలో బోనాలు సమ ర్పించారు. అంతకుముందు ప్రత్యేక వాహ నంపై ఉంచిన మగ్గంపై చీర నేస్తూ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించారు.

చీరనేసిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో గ్రామదేవ తలకు భక్తి శ్రద్ధలతో వాహనంపై చీర నేసి ఒడిబియ్యం సేకరించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి మగ్గంపై చీర నేసి అలరించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, నాయకులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గురజాడ బాలాజీ, గుండెల్లి ఆంజనే యులు, ఎల్లంయాదవ్, మార్కండేయ పద్మ శాలి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మిరుదొడ్డిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 1 : మిరుదొడ్డిటౌ న్‌లో శుక్రవారం చిన్న ముత్తయ్య అనే వృద్ధుడు మృతి చెందాడు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీలు దార స్వామి, ధర్మారం లక్ష్మీ మల్లయ్య, నాయకులు కాస కిష్టయ్య, దార మల్లయ్య, నక్క సాయి కుమార్, ఎల్లయ్య, చంద్రయ్య ఉన్నారు.

రైల్వేలైన్ బాధితుల ఆందోళన

పెద్దకోడూరులో ఆందోళన చేస్తున్న రైల్వేలైన్ బాధితులు

చిన్నకోడూర్ నవంబర్ 1: రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా తమ ప్లాట్లు పోతున్నా యని చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన బాధితులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేలైన్‌లో ప్లాట్లు పోతున్నాయని అధికారులు చెప్పకపోవడం ఏమిటని బాధితులు ప్రశ్నించారు. 2012లో కొనుగోలు చేశామని, అధికారులు కేవలం ముగ్గురికి మాత్రమే నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. అధికారులకు వ్యతి రేకంగా నినాదాలు చేశారు.

మల్లన్న ఆలయంలో సహస్ర దీపాలంకరణ

మల్లన్న ఆలయంలో లింగాకారంలో దీపాలంకరణ చేసిన ఆలయ అర్చకులు, విద్యార్థులు

చేర్యాల, నవంబర్ 1 : కొమురవెల్లి మల్ల న్న ఆలయంలోని మహామండపంలో ఆల యవర్గాలు సహస్ర దీపాలంకరణ నిర్వహిం చారు. ఆలయ అర్చకులు, ఆగమ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది కలిసి స్వామివారికి ఎదురుగా మహామండపంలో లింగకారంలో దీపాలు వెలిగించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చ కుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్ష కులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'డీ' నుంచి 'ఏ' లోకి మార్చాలి

కౌంటర్‌లో వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

హుస్నాబాద్, నవంబర్ 1: సామాజి కంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో బీసీ కమి షన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ముదిరాజ్ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు పెండెల అయిలయ్య హుస్నా బాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ కరీంన గర్ కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ ఆధ్వర్యంలో సర్వే జరుగుతున్నందున కులపెద్దలతో అక్క డికి వెళ్లి కమిషన్ సభ్యులకు వినతి పత్రం అందజేశామని చెప్పారు. కుల గణన వేగ వంతం చేసి జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని, 50 ఏండ్లు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలని వినతిప త్రంలో కోరామన్నారు.ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్, రేగొండ మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు యెడల వనేశ్ పాల్గొన్నారు.

విద్యాజ్యోతి పథకాన్ని అమలు చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట, నవంబర్1: విద్యాజ్యోతి పథ కాన్ని అమలు చేయాలని బీఆర్ఎస్ పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేశ్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి సర్కార్ తుంగలో తొక్కుతున్న దని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాజ్యోతి పథకం ద్వారా టెన్త్ పాసైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ. 10,000, ఇంటర్ పాసైన వారికి రూ. 15000, పీహెచ్‌డీ పూర్తిచేస్తే రూ.5లక్షలు ఇస్తామని అసెంబ్లీ ఎన్నిల్లో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి ఇప్పుడు విద్యార్థులను మోసం చేస్తు న్నారన్నారు. సమావేశంలో చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజ్జ రాజు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి రాకేశ్, నాయ కులు పడిగే లింగం, గుండెలి నాగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కమిటీ

నంగునూరు, నవంబర్ 1: మండలంలోని పాలమాకుల లో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెర్క రాజకుమార్, ఉపాధ్యక్షులుగా పంగ సంపత్, తోటపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శిగా నగేశ్, కోశాధికారిగా పంగ కనకయ్య, కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమి తి జిల్లా కన్వీనర్ సత్తయ్య మాట్లాడుతూ.. మాలలపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టేందుకు పోరాడాలన్నారు. నాయకులు శ్రీనివాస్, నర్సింగరావు, యాదగిరి, కిరణ్, రాంబాబు, రాజు, కనకయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

మహిళలు, పిల్లల సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

సిద్దిపేట సీపీ అనురాధ

హుస్నాబాద్ డివిజన్ పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అనురాధ

హుస్నాబాద్, నవంబర్ 1: మహిళలు, పిల్లల సంరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రాధాన్యమివ్వాలని సిద్దిపేట సీపీ అనురాధ కోరారు. శుక్రవారం సిద్దిపేట కమి షనరేట్‌లో హుస్నాబాద్ డివిజన్ పోలీసు అధి కారులతో జరిగిన నేరాల సమీక్షా సమావే శంలో ఆమె మాట్లాడారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలన్నారు. పట్టణాలు, గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల రవాణా, వినియోగం జరగకుండా నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీసు నీతి, నిజాయితీతో విధులు నిర్వ హించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాల న్నారు. హుస్నాబాద్, చేర్యాల పట్టణాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణపై అవ గాహన కల్పించాలని సూచించారు. వీపీవో వ్యవస్థను పటిష్టం చేసి వారానికి నాలుగు సార్లు గ్రామాల్లో పర్యటించేలా చూడాల న్నారు. సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, బెల్టు షాపులు నిర్వ హించే వారిని బైండోవర్ చేయించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి నేరాలను అదుపు చేయాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహించని అధికా రులు, సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు.సమావేశంలో హుస్నాబాద్ ఏసీపీ సతీశ్ వాసాల, సీఐలు శ్రీనివాస్, శ్రీను, కిరణ్, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, ఎస్సైలు మహేశ్, రాజు, విజయభాస్కర్, షేక్‌మహ బూబ్ పాల్గొన్నారు.

హోంగార్డుల సంక్షేమానికి కృషి

సిద్దిపేట కలెక్టరేట్,నవంబర్1: హోంగా ర్డుల సంక్షేమానికి కృషి చేస్తానని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. అనురాధ తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ ఆధ్వర్యంలో దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూని ఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యమన్నారు. హోంగార్డ్స్‌కు యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేస్తామన్నారు. రెయిన్ కోట్స్ ,హెల్త్ కార్డుల గురించి పై అధి కారులకు ప్రపోజల్స్ పంపించామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వ హిస్తామన్నారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్‌చంద్రబోస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, హోంగార్డు అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేంద ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం

దీపావళి టపాసుల చెత్తను ఊడ్చుతున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 1: హుస్నా బాద్ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దు కునేందుకు ప్రజలు సహకరించాలని మున్సి పల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్నకో రారు. స్వచ్ఛదీవాలి, శుభ్ దీవాలికార్యక్ర మాన్ని 20వ వార్డులో శుక్రవారం నిర్వహిం చారు.దీపావళి సందర్భంగా రహదారులపై కాల్చిన హానికరమైన పటాకుల చెత్తను ఊడ్చి చెత్త వాహనంలో వేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు. పట్ట ణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డుకు చెందిన మాధవరెడ్డి, కొమురవెల్లి, రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

నినాదాలు చేస్తున్న దివ్యాంగులు

సిద్దిపేట టౌన్, నవంబర్ 1 : కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ దారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్య దర్శి కెమ్మసారం అశోక్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో దివ్యాంగులు,వృద్ధులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీడీ కార్మి కులు,వృద్ధులు, ఒంటరి మహిళలు,చేనేత కార్మికులకు 4వేల పింఛన్ ఇస్తామని నమ్మబ లికిందన్నారు. దివ్యాంగులకు 6వేల పింఛన్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట ఎత్తడం లేదని మండిపడ్డారు. పింఛన్‌దారుల సమ స్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ ముందడుగు వేస్తున్నదని, అందులో భాగంగా ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 3న సిద్ది పేట వయోల గార్డెన్‌లో చేయూత పింఛన్ల పెంపు సభ తలపెట్టారని పేర్కొన్నారు.

కొమురవెల్లి ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

కొమురవెల్లి, నవంబర్ 1 : కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కొము రవెల్లిఎస్సైపై విచారణ చేపట్టడంతో పాటు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్య దర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్ర వారం మండలంలోని మర్రిముచ్చాలలో బి.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కొమురవెల్లి ఎస్సై రాజు కేవలం అధికార కాంగ్రెస్ పార్టీకే ప్రాధాన్యమి స్తున్నాడని, ప్రతిపక్షంలో ఉన్న నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తీవ్ర పదజాలం వాడు తున్నాడని ఆరోపించారు. ఇటీవల జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రసూ లాబాద్, పోసాన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి వస్తే ప్రతాప్‌రె డ్డికి ఎస్కార్ట్‌గా ఎస్సై రాజు వ్యవహరించాడని ఆరోపించారు. అన్ని పార్టీలను సమానంగా చూడాల్సిన ఎస్సై కేవలం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం సరికాద న్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సీపీఎం సీని యర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, సురేందర్‌రెడ్డి, పబ్బోజు దుర్గయ్య, పాశికంటి బాలరాజు, బూర్గు సత్తయ్య, మెర్గు నరేశ్, బోయిని మల్లేశం పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుచేస్తే అధిక ఆదాయం

ఎన్సాన్‌పల్లిలో ఆయిల్‌పామ్‌లో అంతరపంటను పరిశీలిస్తున్న ఏవో శ్రీనాథ్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 1 : ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసా యాధికారి శ్రీనాథ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎన్సాన్‌పల్లిలో ఆయిల్‌పామ్ పంటను పరిశీలించారు. గ్రామానికి చెందిన ఓ రైతు ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా సాగు చేస్తున్న టమాట, వంకాయ పంటలను పరిశీలించారు. అంతకుముందు కంది పంటను పరిశీలించి మచ్చల పురుగు ఆశించి డంతో రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరానికి ఆయిల్‌పామ్ టన్ను ధర మార్కెట్‌లో రూ.19 వేలు ఉంద న్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసుకోవడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవ చ్చని.. మండలంలోని రైతులందరూ ఆయి ల్‌పామ్ పంటను సాగు చేసుకోవాలన్నారు. ఏఈవో నవనీత, రైతులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 1: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి, చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల గ్రామాల వాగుల నుంచి గురు, శుక్ర వారాల్లో ఆయా గ్రామాలకు చెందిన వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని మద్దూరు పోలీసులకు అప్పగిం చారు. ఇటీవల గ్రామాల్లో ఇసుక దందా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపు తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసు కొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

లక్ష్మక్కపల్లి గ్రామ శివారులో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ములుగు, నవంబర్1 : మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూ మిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జాచేశారని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని శుక్రవారం గ్రామ స్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల జోక్యం చేసుకొని గ్రామస్తులకు నచ్చజెప్పడంతో సమస్య సద్దుమనిగింది.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మర్కూక్,నవంబర్1: అనుమానాస్పదస్థి తిలోయువకుడు మృతి చెందిన ఘటన మర్కూక్ మండలంలోని నర్సన్నపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. మర్కూక్ పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన డోకూరి బుచ్చిరెడ్డి(38) గురువారం రాత్రి తల్లి సుగుణమ్మతో కలిసి దీపావళి పండుగ నిర్వహించుకొన్నాడు. అనంతరం బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. శుక్ర వారం ఉదయం గ్రామ శివారులో విగతజీ విగా పడి ఉన్న బుచ్చిరెడ్డిని అటుగా వెళ్లిన గ్రామస్తులు చూసి కుటుంబ సభ్యులు, పోలీ సులకు సమాచారం అందించారు. మర్కూక్ ఎస్సై దామోదర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

రాయపోల్, నవంబర్ 1: దౌల్తాబాద్ మండలం గాజులపల్లికి చెందిన కారుపాక అర్జున్ పెంకుటిల్లు ప్రమాదవశాత్తు గురు వారం రాత్రి విద్యుదాఘాతానికి ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమైంది ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, 20 తులాల వెండి, తులం బంగారం,రూ.2 లక్షల డబ్బులు, బట్టలు పూర్తిగా కాలిపోయాయి.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్య

దుబ్బాక, నవంబర్1: దుబ్బాక నియోజ కవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండ లంలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మ హత్య చేసుకున్నారు. ఒకరు ఆర్థిక ఇబ్బందు లతో చెరువులో పడి ఆత్మహత్య చేసుకోగా, మరో వ్యక్తి తన పేరుమీద భూమి లేదని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘట నలకు సంబంధించిన వివరాలను భూంపల్లి పోలీసులు వివరించారు. అక్బర్‌పేట-భూం పల్లి మండలం పోతారెడ్డిపేటలో తుమ్మల దేవదాసు(59) ఆర్థిక ఇబ్బందులతో బాధప డుతున్నాడు. శుక్రవారం ఉదయం చెరు వులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థాని కుల సమాచారంతో కుటుంబీకులు చెరువువ ద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఎనగుర్తిలో యువకుడి ఆత్మహత్య

అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఎనగు ర్తిలో పోషిగారి స్వామి(39) ఆత్మహత్య చేసుకున్నాడు. స్వామి తండ్రి అంజయ్య నెల రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి పేరుమీద ఉన్న రెండు ఎక రాల భూమి తన పేరుమీద కావడం లేదని మానసికంగా కలత చెందాడు. గురువారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం గ్రామ శివారులోని మర్రి చెట్టుకు స్వామి ఉరి వేసుకున్నాడు. చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని అటుగా వెళ్తున్న గ్రామస్తులు చూశారు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరీశ్ తెలిపారు.

అప్పులు తీర్చేమార్గంలేక ఆత్మహత్య

రాయపోల్, నవంబర్ 1: అప్పులు తీర్చే మార్గంలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆరేపల్లిలో చోటు చేసుకుంది. రాయపోల్ ఎస్సై రఘుపతి తెలి పిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రామన్న (43) కొద్ది రోజుల క్రితం గ్రామం లో 20 గుంటల వ్యవసాయ భూమి కొను గోలు చేశాడు. భూమి కొనడానికి చేసిన అప్పులు తేర్చే మార్గం లేక ఆభూమిని అమ్మ కానికి పెట్టగా అది అమ్ముడుపోలేదు. గురు వారం తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లి వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తర లించేలోగా మృతి చెందాడు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నాడు. మృతుడి భార్య సనా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాడవాడలా దివ్వెల దీపావళి

- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబురాలు
- సందడిగా గ్రామాలు,పట్టణాలు

సిద్దిపేటలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

దుబ్బాక: దుకాణాల్లో లక్ష్మీపూజలు చేస్తున్న వ్యాపారులు

జిల్లా వ్యాప్తంగా గురువారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. వర్తక, వ్యాపార దుకాణాల్లో లక్ష్మీ పూజలు చేశారు. సాయంత్రం ఇండ్లు, దుకాణాల ఎదుట ఏర్పాటు చేసిన దీపాలు ఆకట్టుకున్నాయి. పటాకుల మోతతో గ్రామాలు, పట్టణాలు సందడిగా మారాయి. బంధుమిత్రులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ,నవంబర్1

సిద్దిపేట ఆర్టీసీ డిపోలో పూజలు చేస్తున్న మహిళా ఉద్యోగులు

ధూళిమిట్టలో దీపాలు వెలిగిస్తున్న చిన్నారులు

కోహెడ: దుకాణం ఎదుట దీపాలు వెలిగిస్తున్న మహిళలు

సిద్దిపేటలో కుటుంబ సభ్యులతో పటాకులు కాలుస్తూ..

మద్దూరు: నర్సాయపల్లిలో పటాకులు కాల్చుతున్న చిన్నారులు

తాళం వేసిన ఇంట్లో చోరీ

గజ్వేల్, నవంబర్ 1: తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని సంగాపూర్ మార్గంలో ఓ ఇంట్లో నివాసం ఉంటున్న రఘుపతిరెడ్డి దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని అల్వాల్ ప్రాంతంలో ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉన్నట్లు గమనించిన పక్కింటి వారు రఘుపతిరెడ్డికి సమాచారం అందించారు. వెంటనే ఇంటికొచ్చి చూడగా ఇంట్లోని ఆరు తులాల బంగారు ఆభరణా లు, రూ.65వేల నగదు దొంగలు అపహ రించినట్లు గుర్తించి వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీ సులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చేర్యాలలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

చేర్యాల, నవంబర్ 1 : పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద గురువారం ఏఐటీ యూసీ 105 ఆవిర్భావ దినోత్సవాన్ని పుర స్కరించుకుని ఆ సంఘం జెండాను జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్ ఆవిష్కరిం చారు.అనంతరం అశోక్ మాట్లాడుతూ కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు కోడ్‌లుగా విభజించి చెలగాటం ఆడుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభు త్వ రంగ సంస్థలను పరిరక్షించేందుకు, కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశ వ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్ర మంలో నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, మమత, ఆంజనేయులు, సుదర్శన్, కిషన్, రాజు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

మిరుదొడ్డి, నవంబర్ 1 : కలిసి మెలిసి ఉన్న అన్నదమ్ములకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు విడదీయాలని చూస్తున్నాయని మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వ హించే మాలల మహా పాదయాత్రను విజ యవంతం చేయాలని కోరారు. సమావే శంలో మాల మహానాడు మండల అధ్య క్షుడు దార స్వామి, నాయకులు నక్క సాయి కుమార్, దార మల్లయ్య, రాజయ్య, చంద్రం, మహేశ్, కిష్టయ్య పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారిగా పల్వన్‌కుమార్

సిద్దిపేట,నవంబర్ 1: జిల్లా వైద్యాధికా రిగా డాక్టర్ పల్వన్‌కుమార్ జిల్లా కార్యా లయంలో శుక్రవారం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వికారాబాద్ డీఎంహెచ్‌వోగా పనిచేశా నని తెలిపారు. అనంతరం జిల్లా కార్యా లయ సిబ్బంది పరిచయం చేసుకున్నారు. జిల్లా కార్యాలయంలోని డిప్యూటీ డీఎంహె చ్ఎంవోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు , వైద్యాధి కారులు, కార్యాలయ సిబ్బంది అతడిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ ,శ్రీనివాస్, డాక్టర్ రేవతి, ఏవో నవీన్ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ అనిల్‌కు మార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య

మృతుడు శంకర్ (ఫైల్)

బెజ్జంకి, నవంబర్1: డీఎస్సీలో టీచర్ ఉద్యోగం రాలేదనే మనస్తాపంతో ఉరేసు కొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన మండలంలోని గుగ్గిళ్లలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివ రాల ప్రకారం.. గ్రామానికి చెందిన సోమ శంకర్(33) బీఈడీ, పీజీ పూర్తిచేశాడు. డీఎస్సీ ఉద్యోగం కోసం ప్రయత్నించగా ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఉద్యోగం రాలేదు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకున్నాడు. గురువారం ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసు లకు సమాచారం ఇచ్చారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో పోస్టు మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగిం చినట్లు ఎస్సై వివరించారు. మృతుడి సోద రుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.